# అగ్నిమాపకశాఖలో 325 కొలువులు

- భర్తీకి ఆర్థికశాఖ అనుమతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర విపత్తుల నివారణ, అగ్నిమాపకశాఖలో ఖాళీలను భర్తీచేయడానికి రాష్ట్ర ఆర్థికశాఖ పచ్చజెండా ఊపింది. వివిధ క్యాటగిరీల్లో 325 పోస్టులను పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు (టీఎస్‌ఎల్పీఆర్బీ), తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా భర్తీచేసేందుకు ఆర్థికశాఖ ఆదేశాలు జారీచేసింది. ఇందుకు అవసరమైన సమస్త సమాచారాన్ని టీఎస్‌ఎల్పీఆర్బీ, టీఎస్‌పీఎస్సీకి ఇవ్వాలని అగ్నిమాపకశాఖను ఆర్థికశాఖ ఆదేశించింది.

**క్యాటగిరీల వారీగా పోస్టుల వివరాలిలా ఉన్నాయి.**

| క్యాటగిరీ | ఖాళీల సంఖ్య |
|---|---|
| స్టేట్ ఫైర్ ఆఫీసర్లు | 20 |
| ఫైర్‌మ్యాన్ | 169 |
| డ్రైవర్ ఆపరేటర్లు | 129 |
| టైపిస్టులు | 4 |
| జూనియర్ అసిస్టెంట్లు | 2 |
| జూనియర్ స్టెనో | 1 |
| **మొత్తం** | **325** |